## ప్రధాన పరిశోధనా సంస్థలు - అగ్రికల్చర్ రీసెర్చ్

| | |
|---|---|
| సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజినీరింగ్ | పోర్ట్‌బ్లెయిర్, భోపాల్ |
| సెంట్రల్ అరిడ్ జోన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ | జోధ్‌పూర్ (రాజస్థాన్) |
| సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాటన్ రీసెర్చ్ | నాగ్‌పూర్ (మహారాష్ట్ర) |
| సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ | కొచి (కేరళ) |
| సెంట్రల్ ప్లాంటేషన్స్ క్రాప్స్(కోకోనట్) రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ | కాసరగోడ్ (కేరళ) |
| సెంట్రల్ పొటాటో రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ | సిమ్లా (హిమాచల్‌ప్రదేశ్) |

# రెండు ముల్లులు ఎన్నిసార్లు కలుసుకుంటాయి?

ఎస్ఐ & కానిస్టేబుల్

మెంటల్ ఎబిలిటీ

ప్రత్యేకం

## గడియారాలు

గడియారం ముఖపరిధి వృత్తాకారంలో ఉంటుంది. వృత్తంలో కోణం 360°. గడియారం ముఖపరిధిని 12 సమభాగాలుగా విభజించారు. వీటిని గంటల అవధి అంటారు. ప్రతి సమభాగాన్ని మళ్లీ అయిదు భాగాలుగా విభజించారు. వీటిని నిమిషాల అవధి అంటారు. ఈవిధంగా వృత్తపరిధి 12×5 = 60 నిమిషాల అవధులుగా ఉంటుంది.

**గడియారంలో ముల్లు రెండు రకాలు**

1. నిమిషాల ముల్లు (పెద్ద ముల్లు)
2. గంటల ముల్లు (చిన్న ముల్లు)

1. **నిమిషాల ముల్లు:** నిమిషాల ముల్లు గడియారం చుట్టూ తిరిగి రావడానికి ఒక గంట పడుతుంది. అంటే 60 నిమిషాల్లో 360° కోణం తిరుగుతుంది.

ఒక నిమిషంలో పెద్ద ముల్లు = $\frac{360^\circ}{60\,min} = 6^\circ$ తిరుగుతుంది.

2. **గంటల ముల్లు:** చిన్న ముల్లు గడియారం చుట్టూ ఒకసారి తిరిగి రావడానికి 12 గంటలు పడుతుంది. అంటే 360° తిరగడానికి 12 గంటలు పడుతుంది.

1 గంటలో (60 నిమిషాలు) చిన్న ముల్లు $\frac{360^\circ}{12\,hrs} = 30^\circ$ తిరుగుతుంది.

ఒక నిమిషంలో చిన్న ముల్లు $\frac{30^\circ}{60\,min} = \frac{1^\circ}{2}$ తిరుగుతుంది.

### నిమిషాలు, గంటల ముల్లుల మధ్య సంబంధం

| | నిమిషాల ముల్లు | గంటల ముల్లు | వ్యత్యాసం |
|---|---|---|---|
| 1 గంటలో | 360° | 30° | 330° |
| 1 నిమిషంలో | 6° | ½° | 5½° |
| నిష్పత్తి | 12 : | 1 | 11 |

- ప్రతి గంటకి పెద్ద ముల్లు చిన్న ముల్లు కంటే (360°–30°) 330°ఎక్కువ తిరుగుతుంది.
- ప్రతి నిమిషానికి పెద్ద ముల్లు, చిన్న ముల్లు కంటే 5½° (6°- ½°) ఎక్కువ తిరుగుతుంది.
- 60 నిమిషాల్లో పెద్ద ముల్లు, చిన్న ముల్లు కంటే 55 నిమిషాలు ముందుగా తిరుగుతుంది.
- నిమిషాల ముల్లు, గంటల ముల్లు కంటే వేగంగా తిరుగుతుంది.
- అర్ధరాత్రి 12 నుంచి మధ్యాహ్నం 12 వరకు సమయాన్ని A.M. (Ante meridiem).
- మధ్యాహ్నం 12 నుంచి, అర్ధరాత్రి 12 గంటల వరకు సమయాన్ని P.M. (Post meridiem) అంటారు.
- ఆర్టీసీ, రైల్వే, విమానయాన సంస్థలు 24 గంటల గడియారాన్ని అమలు చేస్తాయి. వాటి టైమ్‌టేబుల్‌లో టైమింగ్స్ 0 నుంచి 24 గంటల వరకు ఉంటుంది.

### గతంలో అడిగిన ప్రశ్నలు

1. ఒక గడియారంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, చిన్న ముల్లు ఎన్ని డిగ్రీల కోణం తిరుగుతుంది? (S.I. - 2006)
ఎ) 30° బి) 150°
సి) 180° డి) 210°

**వివరణ:** గడియారంలో చిన్న ముల్లు 8 a.m. నుంచి 2 p.m. వరకు మొత్తం 6 గంటలు తిరిగింది. గంటల ముల్లు ఒక గంటలో 30° తిరుగుతుంది. అందువల్ల 6 గంటల్లో (6 × 30°) 180° తిరుగుతుంది.

**జవాబు: సి**

2. ఒక గడియారంలోని పెద్ద ముల్లు 30 నిమిషాల్లో ఎన్ని డిగ్రీల కోణం తిరుగుతుంది?
ఎ) 180° బి) 90°
సి) 30° డి) 15°

**వివరణ:** నిమిషాల ముల్లు ఒక నిమిషానికి 6° తిరుగుతుంది. కాబట్టి 30 నిమిషాల్లో (30×6°) = 180° తిరుగుతుంది.

**జవాబు: ఎ**

**రెండు ముల్లులు (గంటల, నిమిషాల) కలుసుకోవడం**

- రెండు ముల్లులు 12 గంటల్లో 11 సార్లు కలుసుకుంటాయి.
- 11, 12 గంటల మధ్య రెండు ముల్లులు కలుసుకోవు.
- 11 సార్లు = 12 గంటలు
- 1 సారి $\frac{12}{11}$ గంటలు

$\frac{12\times60}{11} = 65\frac{5}{11}$ నిమిషాలు

1. ఒక గంటలో రెండు ముల్లులు ఒకసారి మాత్రమే కలుసుకుంటాయి.




- 12 గంటల్లో రెండు ముల్లులు 11 సార్లు కలుసుకుంటాయి.
- 24 గంటల్లో రెండు ముల్లులు 22 సార్లు కలుసుకుంటాయి.

2. ఒక గంటలో రెండు ముల్లులు వ్యతిరేక దిశలో (ఎదురెదురుగా) లేదా 180° లేదా 30 నిమిషాల సమయంతో ఒకసారి మాత్రమే కలుస్తాయి.




- 12 గంటల్లో రెండు ముల్లులు 11 సార్లు వ్యతిరేక దిశలో ఉంటాయి.
- 24 గంటల్లో రెండు ముల్లులు 22 సార్లు వ్యతిరేక దిశలో ఉంటాయి.

3. రెండు ముల్లులు ఒక గంటలో రెండు సార్లు ఒకే సరళరేఖపై ఉంటాయి. అంటే (0°, 180°).







- రెండు ముల్లులు 12 గంటల్లో 22 సార్లు ఒకే సరళరేఖపై ఉంటాయి.
- రెండు ముల్లులు 24 గంటల్లో 44 సార్లు ఒకే సరళరేఖపై ఉంటాయి.

4. ఒక గంటలో రెండు ముల్లులు లంబంగా లేదా 90° లేదా 15 నిమిషాలు రెండు సార్లు ఏర్పరుస్తాయి.




- 12 గంటల్లో రెండు ముల్లులు 22 సార్లు లంబకోణంలో ఉంటాయి.
- 24 గంటల్లో రెండు ముల్లులు 44 సార్లు లంబకోణంగా ఉంటాయి.

పైన తెలిపిన విషయాలను కింది పటం ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు.

(టేబుల్ –1 గమనించండి)

**టేబుల్ - 1**

| θ | 1 గంట | 12 గంటలు | 24 గంటలు |
|---|---|---|---|
| θ = 0° సరళరేఖపై ఏకీభవించడం | ఒక సారి | 11 సార్లు | 22 సార్లు |
| θ = 180° సరళరేఖపై వ్యతిరేక దిశలో సమయం. 30 నిమిషాలు | ఒక సారి | 11 సార్లు | 22 సార్లు |
| θ = 0° θ = 180° సరళరేఖపై | 2 సార్లు | 22 సార్లు | 44 సార్లు |
| θ = 90° సమయం 15 నిమిషాలు లంబం | 2 సార్లు | 22 సార్లు | 44 సార్లు |

1. ఒక రోజులో గడియారంలోని రెండు ముల్లులు ఒకదానిని ఒకటి ఎన్ని సార్లు అతిక్రమించుకుంటాయి (ఏకీభవిస్తాయి)? లేదా ఒక సరళరేఖపై ఒకే దగ్గర ఎన్నిసార్లు ఏర్పడతాయి?
ఎ) 11 బి) 22
సి) 44 డి) 12

**జవాబు: బి**

2. ఒక రోజులో గడియారంలోని రెండు ముల్లులు ఒకే సరళరేఖపై వ్యతిరేక దిశలో లేదా ఎదురెదురుగా లేదా 180° లేదా 30 నిమిషాలు వ్యత్యాసంతో ఎన్నిసార్లు ఉంటాయి?
ఎ) 11 బి) 44
సి) 12 డి) 22

**జవాబు: డి**

3. ఒక రోజులో గడియారంలోని రెండు ముల్లులు ఒకే సరళరేఖపై ఎన్నిసార్లు ఉంటాయి?
ఎ) 44 బి) 22
సి) 11 డి) చెప్పలేం

**జవాబు: ఎ**

4. ఒక రోజులో గడియారంలోని రెండు ముల్లులు ఒకదానిని ఒకటి లంబ కోణంగా (90°) లేదా 15 నిమిషాల వ్యత్యాసంతో ఎన్నిసార్లు ఉంటాయి?
ఎ) 10 బి) 22
సి) 44 డి) 11

**జవాబు: సి**

5. గడియారంలోని రెండు ముల్లులు ఉదయం 3 నుంచి 9 గంటల మధ్య ఎన్నిసార్లు కలుసుకుంటాయి?
ఎ) 6 బి) 8
సి) 9 డి) చెప్పలేం

**జవాబు: ఎ**

6. గడియారంలోని రెండు ముల్లులు 6 a.m. - 12 p.m. వరకు ఎన్నిసార్లు కలుసుకుంటాయి?
ఎ) 6 బి) 5
సి) 4 డి) 7

**జవాబు: బి**

7. గడియారంలోని రెండు ముల్లులు 6 గంటల వ్యవధిలో ఎన్నిసార్లు కలుసుకుంటాయి?
ఎ) 6 బి) 5
సి) 4 డి) చెప్పలేం

**జవాబు: డి**

(కచ్చితంగా ఏయే గంటల మధ్య అనే విషయం పేర్కొన లేదు.)

**వేగవంతమైన సమయం**

సమయం 9.00 అయినప్పుడు 9.30 నిమిషాలు సూచిస్తే అది 30 నిమిషాలు ముందు (ఫాస్ట్)గా తిరుగుతుంది అంటారు.

**ఆలస్యమైన సమయం**

సమయం 8.00 అయినప్పుడు ఒకగడియారం 7.45 నిమిషాలను సూచిస్తే అది 15 నిమిషాలు ఆలస్యం (స్లో)గా తిరుగుతుందని అంటారు.